ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక



**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక



ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం మంగళవారం 30 4-2024 సంపుటి :1 సంచిక :244 పేజీలు : 4 వెల : 5-00


## పెన్షన్ల పంపిణీలో రాజకీయం

- ప్రభుత్వ యంత్రాంగం ఉన్నా చోద్యం
- కావాలనే జగన్ నాటకాలు
- చంద్రబాబు



## తెలంగాణలో మెజార్టీ సీట్లు బిజెపివే

బిజెపి నేత తమిళ సై సౌందర్యరాజన్





# ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో భూములు హాంఫట్



- మన భూములు లాక్కునే దుష్టపన్నాగం
- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కన్నా ఎపి స్కామ్ పెద్దది
- ఐదేళ్లుగా బటన్ నొక్కే నాటకాలతో ప్రజలకు బురిడీ
- ఐదేళ్ల జగన్ పాలనలో ఎపి సర్వనాశనం
- డోన్ సభలో టిడిపి అధినేత చంద్రబాబు నిప్పులు



నంద్యాల,ఏప్రిల్29 ఆంధ్రప్రగతి
ల్యాండ్ టైటిల్ యాక్ట్‌తో జగన్ ప్రభుత్వం భూములు దోచుకునేందుకు కుట్ర పన్నిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. మన భూములు మనకు దక్కకుండా సీఎం జగన్ చేస్తారని విరుచుకుపడ్డారు. ప్రజల ఆస్తులు దోచుకునేందుకు కుట్ర పన్నారని విమర్శించారు. నంద్యాల జిల్లాలోని డోన్‌లో 'ప్రజాగళం' భారీ బహిరంగ

- మిగతా 2లో పేజిలో

# సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు

- సీబీఐ దర్యాప్తుపై స్టే కోరిన మమత ప్రభుత్వం
- వ్యక్తుల ప్రయోజనాల కోసం కోర్టులను ఆశ్రయిస్తారా
- తీవ్రంగా మందలించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్29 ఆంధ్రప్రగతి
సందేశ్‌ఖాలీ ఆగడాలపై దర్యాప్తు విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు మందలించింది. వ్యక్తుల ప్రయోజనాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఎలా ఆశ్రయిస్తుందని ప్రశ్నించింది. సందేశ్‌ఖాలీ అంశంలో సీబీఐ దర్యాప్తుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బీఆర్ గవయ్, జస్టిస్ సందీప్‌మెహతా నేతృత్వంలోని బెంచ్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. దీనిపై పశ్చిమబెంగాల్ తరపున హాజరైన న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ..

'ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు కొన్ని వ్యాఖ్యలు చేసింది. ఇవి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉండటంతో స్పందించాం. నాడు హైకోర్టు

- మిగతా 2లో పేజిలో

## బెయిల్‌మీదున్న జగన్.. బాబును జైల్లో పెట్టడా

- ఐదేళ్లుగా బెయిల్ మీద ఉంటూ అధికారం చలాయింపు
- మద్య నిషేధం పేరున పేదల రక్తం పీల్చిన జగన్
- పిఠాపురం రోడ్‌షోలో పవన్ కళ్యాణ్ విమర్శలు



పిఠాపురం,ఏప్రిల్29ఆంధ్రప్రగతి
ఎపిలో వచ్చేది కూటమి ప్రభుత్వమేనని జనసేనాని పవన్ కళ్యాణ్ అన్నారు. చంద్రబాబును జైల్లో పెట్టినోడు ఎవడు..? ఐదు సంవత్సరాలుగా బెయిల్ మీదున్న వ్యక్తి..! ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదేళ్లుగా బెయిల్ మీదున్నాడు. అతడిపై 30 కేసులున్నాయి. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి ఏరులై పారిస్తున్నాడు. రూ.60 ఉండే క్వార్టర్ ఇప్పుడు రూ.200 పలుకుతోంది. రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తూ జనం ఆరోగ్యాన్ని పాడుచేస్తున్నాడు. అధికారంలోకి రాగానే ఈ విధానాన్ని మార్చేస్తాం. వచ్చేది కూటమి ప్రభుత్వమే' అని పవన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌పై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ విమర్శలు గుప్పించారు. పిఠాపురం మండలంలో పవన్ రోడ్ షో నిర్వహించారు.

- మిగతా 2లో పేజిలో

# చంద్రబాబును నమ్మితే అంతే సంగతులు

- కొండచిలువ నోట్లో తలపెట్టడమే
- విలువలు,విశ్వసనీయతేని వ్యక్తి బాబు
- దుష్టచతుష్టయంతో పోరాడుతున్నా
- బాబు గెలిస్తే సంక్షేమ పథకాలు మాయం
- పొన్నూరు సభలో జగన్ హెచ్చరిక

మిగతా 2లో

చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబు ఎలాంటివాడో చెప్పడానికి 2014 కూటమి మేనిఫెస్టో సరిపోతుందని మండిపడ్డారు. విలువలు, విశ్వసనీయత లేని బాబు.. ఎన్నికలయ్యాక మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తాడని విమర్శించారు.





## ప్రజల్లో గదందరగోళం వల్ల మాకు మేలు

**న్యూస్ 24 చానెల్ సర్వేతో తేలింది**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ట్వీట్**

హైదరాబాద్,ఏప్రిల్29 ఆంధ్రప్రగతి
లోక్‌సభ ఎన్నికల్లో ఇప్పటికే పలు సర్వేలు ప్రకటిస్తున్నాయి. తాజాగా న్యూస్ 24 చానెల్ సర్వే వివరాలు వెల్లడి అయ్యాయి. ఈ సర్వేలో బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి, అతి పెద్ద పార్టీగా అవతరించబోతుందని తేలినట్లు ఆ న్యూస్ చానెల్ ప్రకటించింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బడా భాయ్ మోదీ .. ఛోటా భాయ్ రేవంత్ మధ్య తెలంగాణలో తీవ్ర గందరగోళం నెలకొందని న్యూస్ 24 సర్వే వెల్లడించినట్లు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని అంచనా వేస్తున్నారు.

# నవరత్నాల పేరుతో నవ మోసాలు

(మొదటి పేజీ (తరువాయి)

ఈ సభలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి,
ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. నెల్లూరుపాళెం కూడలి జనసంద్రంగా మారింది.కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆత్మకూరు పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో సైకో జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తప్పించి ఎవరూ బాగుపడలేదన్నారు. ఒక నాయకుడికి పరిపాలన దక్షత ఉండాలన్నారు. సంపద సృష్టించాలి.. కానీ ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేయకూడదని హితవు పలికారు. తెలుగు జాతికి, తెలుగువారికి, రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన వ్యక్తి.. ఈ సైకో జగన్ అని విమర్శించారు. జాబు రావాలంటే బాబు రావాలి, గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలన్నారు. చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని చెప్పారు. అభివృద్ధి జరిగితే సంపద పెరుగుతుందన్నారు. సంపద పెరిగితే ఆదాయాలు పెరుగుతాయని.. ఆర్థిక వ్యవస్థలో ఇదో రహస్యమని వివరించారు. జగన్ అస్సలు చదువుకున్నారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో మన భూములు, ఆస్తులకి రక్షణ లేదన్నారు. బ్రిటీషు కాలం నుంచి వచ్చిన చట్టాలని, రికార్డులని మార్చేశారని



చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మీరు కొట్టే దెబ్బ అదిరిపోవాలి. సీనియర్ నేత, అనుభవం ఉన్న వ్యక్తి,.. జిల్లాను అభివృద్ధి చేసిన వ్యక్తి ఆనం రామనారాయణరెడ్డి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రాజకీయం, డబ్బులు అవసరం లేదు. తాను సంపాదించిన డబ్బు ప్రజల కోసం ఖర్చుపెట్టారు. పోటీకి ఎవరిని పెట్టారో చూశారా? ఆ వ్యక్తిని ఎప్పుడైనా చూశారా? ఏమైనా అభివృద్ధి చేశారా? సోమశిల డ్యాం, కండలేరు డ్యాంని నిర్మించి డెల్టాని సుస్థిరత చేసిన వ్యక్తి ఎన్టీఆర్, టీడీపీ. నెల్లూరు జిల్లాలో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయంటే, అది ఎన్టీఆర్ పుణ్యం. ఇక్కడో ఎమ్మెల్యే ఉన్నాడు...కరోనా సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే... రైతులు కష్టించి పంటలు పండించారు. ధాన్యం అమ్మకాల్లోనూ దోచుకున్నారు. రైతులకు ఏడాదికి రూ.25వేలు ఇస్తాం. వ్యవసాయంలో యాంత్రీకరణ తీసుకొస్తాం. పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. నదులను అనుసంధానం చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'ఇవాళ వైసీపీ మేనిఫెస్టో విడుదల చేస్తే, రైతులకు సంబంధించి ఒక్క పథకం లేదు. మద్యపాన నిషేధం చేస్తానని చేశారా?... మద్యం మీదా దోచుకుంటున్నారా? లేదా? మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతానని అన్నాడు. సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నాడు. మహిళల తాళిబొట్లు తెంచేశాడు. గులకరాయి డ్రామా బయటపడింది.

అందరూ బ్యాండ్లు పెట్టుకుంటున్నారు. గులకరాయితో హత్యాయత్నం చేశారంటారు. కోడికత్తిని గుచ్చారంటారు.కూటమి ప్రభుత్వం రాగానే అంగన్‌వాడీలు, హోంగార్డులు, ఉపాధ్యా యులకు న్యాయం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. సీఎం జగన్ ఇవాళ చేతులెత్తేశారు. వైకాపా మేనిఫెస్టోతో పోలిస్తే.. మా మేనిఫెస్టో సూపర్ సక్సెస్. చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్. నేరాలు, ఘోరాలు చేయడంలో జగన్ పీహెచ్‌డీ చేశారు. వైకాపా మేనిఫెస్టోలో రైతులకు ఏమీ చెప్పని దుర్మార్గుడు జగన్. తమ మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని అన్నారు. అందులో హామీలను నెరవేర్చారా?మద్య నిషేధం చేస్తానన్న హామీ ఏమైంది? స్వార్థం కోసం మహిళల తాళిబొట్లు తెంపేసిన వ్యక్తి జగన్' అని చంద్రబాబు విమర్శించారు.

## 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైసీపీనే

(మొదటి పేజీ (తరువాయి)

. ఈ మేనిఫెస్టోపై మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. పేద వాడి జీవన ప్రమాణాలకు అనుగుణంగా తమ మేనిఫెస్టో ఉందని అన్నారు. మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని తమ నాయకుడు జగన్ చెప్పారన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడులాగా వారి మేనిఫెస్టో పేరుతో తాము దగా చేయమన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయంపై ఈ ఐదేళ్లు ఫోకస్ పెట్టామని ఉద్ఘాటించారు. వచ్చే ఐదేళ్లు కూడా వాటిపై దృష్టి పెడతామన్నారు. విశాఖపట్నాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాల నేది సీఎం జగన్ కల అని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోనే రిఫరెండంగా తీసుకుంటున్నామన్నారు. రూ. 25 వేల లోపు జీతం ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నవరత్నాలు అందించడం శుభపరిణామమని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

## రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

(మొదటి పేజీ (తరువాయి)

నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు క్లళెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్ధినేని స్వర్ణ ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కోమటిరెడ్డి.. మాటలు జాగ్రత్త



కరీంనగర్: ఎన్నికల వేళ తెలంగాణలో రాజ కీయం హీటె క్కింది. బీఆర్ఎస్, కాం గ్రెస్ నేతల మధ్య మా టల యుద్ధం నడుస్తోంది. తాజాగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.హవాలా దందా కోమటిరెడ్డికే సాధ్యమని తీవ్ర ఆరోపణలు చేశారు.కాగా, పాడి కౌశిక్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ..'కోమటిరెడ్డి వద్ద 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారని నాకు ఫోన్ చేశారు. వారంతా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కానీ, నేను ఆయన మాటలు నమ్మలేదు. ఆయనన్ను మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి. కేసీఆర్‌కు సైనికులుగా మేమంతా ఉన్నాము.

## రాయబరేలీ, అమేథీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

లక్నో : గత కొంత కాలంగా ఉత్తర్‌ప్రదేశ్ రాయబరేలీ, అమేథీ లోక్‌సభ స్థానాల కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతూ వస్తోంది. ఈ తరుణంలో ఆ రెండు స్థానాల అభ్యర్థుల్ని ఖరారు చేసేందుకు ఇవాళ కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ (సీఈసీ) కానుంది.సీఈసీ సమావేశంలో కాంగ్రెస్ కంచుకోట రాయబరేలీ, అమోథీ స్థానాల్లో ఎవరు ఎన్నికల బరిలోకి దిగనున్నారనే అశంపై స్పష్టత రానుంది.కాంగ్రెస్‌కు కంచుకోట
గాంధీ-నెహ్రూ కుటుంబంలోని సభ్యులు గత కొన్ని దశాబ్దాలుగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ రాయబరేలి నుంచి పార్లమెంట్ సభ్యులుగా ఉంటూ వస్తున్నారు.అభివృద్ధి కార్యక్రమాలతో ఈ ప్రాంతాలను తమ కంచుకోటగా మార్చుకున్నారు. అక్కడి ప్రజలతో బలమైన సంబంధాలను ఏర్పరచుకున్నారు.

## మోదీ సర్కార్ వెళ్లిపోయింది



ఢిల్లీ: భారతదేశంలో రెండు దశల ఎన్నికలు పూర్త య్యాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇంకా ప్రధాన పార్టీల కీలక నేతలు ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.ఈ తరుణంలో తమ పార్టీ మేనిఫెస్టోపై నిరంతరం విమర్శలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత పీ చిదంబరం మండిపడ్డారు ప్రారంభంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రధాని మోదీ పట్టించుకోలేదు.

ఏప్రిల్ 19న మొదటి దశ ఎన్నికలు పూర్తయిన తరువాత మేనిఫెస్టో మీద తీవ్రంగా విమర్శిస్తూ వస్తున్నారు. మొదటి దశ ఎన్నికల తర్వాత మేనిఫెస్టో కొత్త స్థాయిని సంతరించుకుందని చిదంబరం పేర్కొన్నారు.

## సూపర్-6.. సూపర్-10 పేరుతో 'కూటమి' మరో మోసం



గుంటూరు: మరోసారి కూటమి మోసం చేసే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. సూపర్-6, సూపర్-10 పేరుతో మరోసారి మోసానికి తెరలేపారన్నారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ, 2014లో చంద్రబాబు మాయమాటలు చెప్పారు.. ప్రజల్ని నమ్మించి టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2019లో ఇచ్చిన హామీలను సీఎం జగన్ అమలు చేశారు. మరోసారి ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామన్నారు.

### దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి
### మూడోసారి మోడీనే గెలిపించాలి
### పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

పోరుబందర్,ఏప్రిల్27 వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రదానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

## దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు

(మొదటి పేజీ (తరువాయి)

వారికి రాజ్యాంగపరంగా దక్కాల్సిన హక్కులకు కూడా దిక్కులేని పరిస్థితి మీ పాలనలో ఎదురవుతోంది. నిధులు దారి మళ్లించి బ్జడెట్ పరంగా 'ఉప ప్రణాళిక'ని మంట గలిపారు. మీరొచ్చేదాకా కొనసాగుతున్న 28 పథకాలు, కార్యక్రమాలను నిర్దయగా, నిర్లక్ష్యంగా నిలిపివేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు జరుగుతున్నా.. దాష్టీకాలు పెరుగుతున్నా పట్టనట్లే ఉన్నారు. వాటిని నివారించి వారిని కాపాడే నిర్దిష్ట చర్యలు లేవు. ప్రధానంగా వారికి రక్షణ లేదు. పైగా, ఇలా దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న వారిలో ఎక్కువమంది మీ పార్టీకి చెందిన పెత్తందార్లు, మోతుబర్లు, రౌడీ మూకలే! ఉన్నారు.' అంటూ జగన్ పాలనా తీరుపై షర్మిల ధ్వజమెత్తారు.ఎక్కడ అవకాశం దొరికినా.. వేదికెక్కి ప్రసంగించినా 'నా ఎస్సీలు, నా ఎస్టీలు' అంటూనే వారిని వంచించారు.

మేలు చేయకపోగా కీడు చేస్తున్నారు. దళితులపై చేసిన దాష్టీకాలకు, నేడు కోర్టులో శిక్షపడ్డా ఆయనను అందలం ఎక్కించాలని సిగ్గు, సంస్కారం వదిలేసినా మీ నాయకత్వానికే చెల్లుతుంది. ఇప్పుడు కూడా మీ పార్టీలోని దళిత నాయకులు, ఏరుదాటి తెప్పతగలేసే మీ బరితెగించిన వాలకాన్ని తట్టుకోలేక ఎలా బయటకు వస్తున్నారో వేరే చెప్పాలా ముఖ్యమంత్రిగారు!' అంటూ జగన్ తీరుపై నిప్పులు చెరిగారు షర్మిల.


పేదలు పెత్తందార్లకు మధ్య క్లాస్ వార్' అంటూనే కడు పేదలైన ఎస్సీ ఎస్టీలు కోలుకోలేని విధంగా మీరు దెబ్బతీశారు. ఇంత అన్యాయమా? అన్ని విధాలా అన్యాయానికి గురవుతున్న ఎస్సీ ఎస్టీలకు సత్వరం విముక్తి కలిగించండి! 'కన్న తల్లే దయ్యమైతే తొట్టెల కట్టే స్థలం లేదన్న' సామెత చందంగా.. ప్రభుత్వమే పగబట్టినట్టుండటం.. దళిత గిరిజన వర్గాల వంచనకు నిలువెత్తు నిదర్శనం. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జరిగిన అన్యాయానికి క్షమాపణలు కోరండి. ఇకపై ఏ వివక్షా లేకుండా, తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మాటివ్వండి. వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యల్ని తక్షణం చేపట్టండి. బాధ్యత కలిగిన రాజకీయ పక్షంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇదే మా డిమాండ్!' అని లేఖలో తనదైన శైలిలో జగన్‌పై విరుచుకుపడ్డారు.

# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

(మొదటి పేజీ (తరువాయి)

పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు.

కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేదామని చాలామంది నా




మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సాధ్యంకాని హామీలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు.

# ఎన్నికల విధులను బాధ్యతతో నిర్వర్తించండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 29:
వచ్చే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ను శాంతియుతంగా, స్వేచ్ఛగా, ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని సాధారణ, వ్యయ, పోలీస్ పరిశీలకులు నోడల్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల సమర్థవంత నిర్వహణపై నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేది, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్. మణికందన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు కిరణ్ తొట్టుపురం అశోకన్, శ్రీశైలం, నందికొట్కూర్, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు టికారాం మీనాతో కలిసి జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, 16 కమిటీల నోడల్ అధికారులు, సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ సమర్థవంత పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు మే నెల 6, 7 తేదీలలో మరో మారు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చడంతో పాటు ర్యాంపులు లేని పోలింగ్ కేంద్రాలకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటికల్ సర్వేలైన్ టీములు మరింత చురుకుగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారులు రెండు రోజుల కోసారి అన్ని టీములతో సమీక్ష నిర్వహించుకొని దిశా నిర్దేశం చేయాలని సూచించారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో అదనపు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వేలైన్ టీమ్ బృందాలను ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. పోలింగ్ రోజు ఈవీఎంలలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే అరగంటలోగా బెల్ ఇంజనీర్లతో రెక్టిఫై చేయించి పోలింగ్ కు అంతరాయం లేకుండా అన్ని పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో ప్రసారమవుతున్న కథనాలు, పత్రికలలో ప్రచురితమవుతున్న పెయిడ్ న్యూస్ కు సంబంధించి నోటీసులు జారీ చేయడంతో పాటు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తదుపరి చర్యలు గైకొనాలని సూచించారు. ఓటర్లను ప్రభావితం చేసే అంశాలపై ప్రత్యేక పటిష్ట నిఘా పెట్టాలని పోలీసు అధికారులను సూచించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు చెసే ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు ఆడిటింగ్ బృందానికి అందచేయాలన్నారు. పత్రికల్లో, టీవీల్లో, వివిధ సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రచార ఖర్చులను, సువిధ అనుమతుల ఖర్చులను అందచేయాలన్నారు. ఆ ఖర్చులను అభ్యర్థుల ఖాతాలో చూపి, నోటీసులు జారీ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియ లో భాగంగా జిల్లాలో చేపట్టిన ప్రణాళిక వివిధ బృందాలు నిర్వహిస్తున్న విధులపై సమగ్ర సమాచారాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. జిల్లాలోని 6 నియోజక వర్గాల పరిధిలో 1711 పోలింగ్ కేంద్రాలు, 146 క్రిటికల్ పోలింగ్ స్టేషన్స్, పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, పోలింగ్ సిబ్బందికి నిర్వహించిన రెండు విడతల శిక్షణ, విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. కౌంటింగ్ ప్రక్రియకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు.

అనంతరం జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 294 పర్యాయాలు వివిధ ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలు, స్థానిక పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై 60 కేసులు నమోదు చేసామన్నారు. ఇప్పటివరకు సుమారు కోటి 25 లక్షలు విలువ చేసే 41,337 లీటర్ల నాటు సారాయి అక్రమ మద్యం సీజ్ చేసామని వివరించారు. అలాగే సుమారు 11,44,000 విలువ చేసే 22.42 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని చెక్ పోస్ట్ లలో ఫ్లయింగ్ స్క్వాడ్ , %ూూ% టీమ్స్ ద్వారా తనిఖీలు నిర్వహించి ఇప్పటివరకు 131 కేజీల సిల్వర్, 707.02 గ్రామ్స్ గోల్డ్, 8,34,000 విలువచేసే చీరలు వివిధ రకాల బహుమతులు వెరసి మొత్తం ఏడు కోట్ల 99 లక్షల రూపాయలు సీజ్ చేసామని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎస్.పి వివరించారు. ఇప్పటివరకు 8202 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామన్నారు. నాలుగు సెంట్రల్ ఫోర్స్ కంపెనీలు జిల్లాకు వచ్చాయని మరో ఐదు కంపెనీలు రావాల్సి వుందన్నారు.

# మాజీసీఎం చంద్రబాబును కలిసి న అభిరుచి మధు.

**-హెలిప్యాడ్ వద్ద అభిరుచి మదు ను ఆప్యాయంగా పలకరించిన బాబు.**


**-పొత్తు ధర్మం అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 29:
సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా డోన్ పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభలో నంద్యాల పార్లమెంట్ బిజెపి కో ఆర్డినేటర్ అభిరుచి మదు పాల్గొన్నారు.హెలిప్యాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అభిరుచి మధు పుష్పగుచ్ఛం అందించారు.అభిరుచి మధును ఆప్యాయంగా పలకరించారు.నంద్యాల పార్లమెంటు లో పొత్తులో భాగంగా ఉన్న అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు.డోన్ తెలుగుదేశం అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఆయన సతీమణి కోట్ల సుజాతమ్మ ,నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి నీ బిజెపి నాయకులు కలిశారు.హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభలో స్టేజి పైకి అధికారికంగా అభిరుచి మధును పిలవడంతో స్టేజి పై ప్రజలకు అభివాదం చేశారు. మండు టెండలో బాబు ప్రసంగానికి ప్రజలు పోటెత్తారు.సభలో బాబు మాటలు ఎండను లెక్కచేయకుండా ప్రజలు ఆసక్తిగా విన్నారు.సభలో టిడిపి,వైసిపి మేనిఫెస్టో తేడాలు వివరించారు.రాష్ట్రంలో వైసిపి పాలనతో ప్రజలు విసిగిపోయా రన్నారు.ప్రాజెక్టులు,ఉద్యోగాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే రాష్ట్రం సుభిక్షంగా మారుతుందని అన్నారు.సాగునీటి ప్రాజెక్టులు,ఉద్యోగ కల్పన,మౌలిక వసతులు కల్పిస్తానని అన్నారు.దుష్టపాలనకు చమర గీతం పాడి కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## అమలుకు సాధ్యం కాని మ్యానిఫెస్టోతో వస్తున్న పొత్తుల కూటమిని మరోసారి చిత్తు చేయండి

**-నాగిని రవి సింగారెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 29:
ఎన్ని కల వేళ పొత్తుల కూటమి మరోసారి అబద్దాలతో మీ వద్దకు వస్తుందని మేనిఫెస్టో అమలు చేయడంలో ఘోరంగా విఫలమై ఓడిన ఈ పొత్తుల కూటమి నాయకులను మరోసారి ఓడించాలని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణంలోని నాలుగో వార్డ్ ఓల్డ్ టౌన్ లో కౌన్సిలర్ తబ్రేజ్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ.. పేదల జీవితాలకు భరోసా కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీని అందించాలని కోరారు. పేదల జీవితాలకు భరోసా నిస్తున్న నవరత్నాలు ప్లస్ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ఆర్సిపిని మరో సారి గెలిపించాలని తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా చూడాలంటే పేదల ప్రభుత్వం రావాలంటే, నంద్యాలలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేయాలంటే మరోసారి మీ అందరి చల్లని ఆశీర్వాదాలను వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాశిమ్ ,హుస్సేన్ రెడ్డి, కోల చిన్న రామయ్య, సలాం ఖాన్, గౌండ రసూల్,మాలిక్, వేణుగోపాల్, మెకానిక్ వల్లి, తిరివీధి సురేష్, సముద్రాల కుమార్, అక్బర్ అలీ,పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సునామి ధాటికి టీడీపీ కూటమి కొట్టుకుపోతుంది.

**- నంద్యాల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 29:
2019 ఎన్నికల్లో వైఎస్సార్సీపీ సునామీ ధాటికి టీడీపీ కూటమి కొట్టుకు పోయిందని, మరోసారి 2024 ఎన్నికల్లో కొట్టుకు పోతుందని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మోసపూరిత వాగ్దానాలతో, మాటలతో, పొత్తులతో కలిసి ఎన్నికల్లో జగనన్నను ఢీ కొట్టేందుకు వస్తున్నారని, దీనిని బట్టి జగన్ మోహన్ రెడ్డి ఎంత భలవంతుడో, ధైర్యవంతుడో ప్రతిపక్ష పార్టీ నాయకులు చెప్పకనే చెబుతున్నారని శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. 2024 ఎన్నికల సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను వివరించారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ....2024 ఎన్నికల సందర్భంగా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టో విశ్వసనీయతకు, మాటతప్పని మడమతిప్పని నాయకత్వానికి గొప్ప నమ్మకం లాంటిదన్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ చంద్రబాబు రూపొందించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏ ఒక్కటి అమలు చేయక ప్రజలను మోసం చేశారన్నారు. నేడు జగనన్న మేనిఫెస్టో ను పవిత్రమైన భగవద్గీత, ఖురాన్, బైబిల్ గా తలంచారని తెలిపారు. ఇచ్చిన మేనిఫెస్టోలో అమలు చేసి దేశంలోని ఇతర రాష్ట్రాలకు జగనన్న ఆదర్శంగా నిలిచారన్నారు. గతంలో మేనిఫెస్టో అంటే ప్రజలు నమ్మేవారు కాదని, అందుకు భిన్నంగా నేడు జగనన్న వచ్చిన తర్వాత మేనిఫెస్టోకు ఒక నమ్మకం, విశ్వసనీయత లభించిందన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం 2019లో ఇచ్చిన హామీలను 99శాతం నెరవేర్చామని ధైర్యంగా చెబుతున్నామని, ఇదే ధైర్యం, దమ్ము టీడీపీ నాయకులకు ఉందా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. నవరత్నాలు అంటే తెలియని వారు రాష్ట్రంలో లేరని, అందులో తెలిపిన ప్రతి పథకాన్ని ప్రజలకు అందించామన్నారు. గతంలో హామీ ఇచ్చిన వాటికి మరింత కొనసాగింపుగా పథకాలను రూపొందించామని వాటిని తూచా తప్పకుండా నెరవేరుస్తామని పేర్కొన్నారు. 2024 మేనిఫెస్టోలో పొందు పరచిన ప్రతి ఒక్క హామీ వల్ల పొందే లబ్ధి గురించి వివరించారు. భవిషత్తులో నంద్యాల జిల్లాను మోడ్రన్ సిటీగా మార్చేందుకు 2వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయన్నారు. మధ్యతరగతి, ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఎంఐజి ప్లాట్స్ కేటాయింపు, బ్యాంక్ రుణాలు, విదేశి విద్య కోసం రుణాలపై రాయితీ, తదితర లబ్ధి వివరాలు అందించనున్నామని తెలిపారు. 25 వేల లోపు జీతాలు ఉంది ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నేడు చేపడుతున్న ఎన్నికల ప్రచారంలో తాము 2019 మేనిఫెస్టోను, 2024 మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకువెళ్తున్నామని, టీడీపీ కూటమి పార్టీ వారు రూపొందించిన మేనిఫెస్టోను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.



తాను ఎమ్మెల్యేగా అధికారం చేపట్టిన కాలంలో కేవలం 3 సంవత్సరాల కాలంలో నంద్యాల జిల్లా, మెడికల్ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల, ఐటీఐ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, 8 పార్క్ లు, అర్బన్ హెల్త్ సెంటర్లు, 5-హైవేలు, 154కోట్లతో అమృత్ పథకం, కుందూ వెడల్పు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి చేశానని గర్వంగా చెబుతున్నానన్నారు.

21 సంవత్సరాలు అధికారంలో ఉన్న టీడీపీ అభ్యర్థి ఫరూక్ 5శాఖలకు మంత్రిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పనిచేశారని అయితే నంద్యాలకు ఏమి చేశారో చెప్పాలని, అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తాను ఏమి చేశారో, లేదా ఎవ్వరిని అభివృద్ధి చేశారో చెప్పాలని, చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. కేవలం సాధారణ ఎమ్మెల్యేగా ఉన్న నేను ఇంత మేర అభివృద్ధి చేశానని, అలాగే తన సొంత నిధులతో శిల్పా సేవాసమితి ద్వారా వివిధ సేవాకార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.

వచ్చే సంవత్సరం నంద్యాలలో నర్సింగ్ కళాశాల, టీడీడీ కళ్యాణమండపం నిర్మాణం, 100కోట్లతో జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్, 174కోట్లతో గోరుకల్లు నుండి నీటి సరఫరా కోసం అమృత్ పథకం, 11కోట్లతో ఐటీఐ కళాశాల భవనాల నిర్మాణం కార్యక్రమాలను ప్రారంభించనున్నామని చెప్పారు. తాను చేసింది, చేయబోయేది ప్రజలకు ధైర్యంగా, నమ్మకంగా చెబుతున్నానని, ఫరూక్ చేసింది ఏమిటో చెప్పాలన్నారు. అపద్దపు మాటలు, మెసాలను తాము చెప్పాల్సిన అవసరత లేదని అన్నారు.

# ప్రజలారా మీ ఆస్తులను, మిమ్మల్ని మీరు కాపాడుకోండి.

*-జిల్లా నాయకుడు గాలి రవిరాజ్.*



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 29:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పోయిన నెలలో అమల్లోకి తెచ్చిన %ూ్రా% ల్యాండ్ టైటిలింగ్ యాక్టు, 2022 (ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల చట్టం, 2022) ప్రజల పాలిట యమపాశంగా మారబోతుందని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు నంద్యాల పట్టణం లోని పార్టీ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల పాటు ప్రజలతో మమేకమై సేవలు చేసిన రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవిన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ ఇక ముందు మూతపడబోతున్నాయా అని సందేహం వ్యక్తం చేశారు పైన తెలిపిన చట్టం ప్రకారం భూ ప్రాధికార సంస్థ, టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారి (%ు=ూ%) నియమితమైన తరువాత ప్రజల తాలూకు స్థిరాస్తులన్నీ అట్టి డి ఆర్ ఓ పరిధిలోకి పోతాయని ఎవరైనా తమ అమ్మాయికి పొలం ఇస్తూ దానపట్టా దస్తావేజు వ్రాయించాలంటే %ు=ూ% నుంచి అనుమతి పొందాల్సి వస్తుందని ప్రజల అవసరాలకి వారి ఆస్తి అమ్ముకోవాలంటే డిఆర్ఓ అనుమతి కావాలి. మీరు బాకీ రాబట్టుకోవడానికి కోర్టు నుంచి తనఖా డిక్రీ పొందితే దాన్ని డిఆర్ఓ దగ్గర తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సిందే నని సదరు డిక్రీని అమలుపరచమని కోర్టుకు వెళ్లాలంటే డిఆర్ఓ నిరభ్యంతర పత్రం ఇవ్వాలి ఎవరైనా స్థిరాస్తి కొనుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత దాన్ని డిఆర్ఓ దగ్గర తిరిగి నమోదు చేయించుకోవాలి. వారి ఆస్తికి సంబంధించి డిఆర్ఓ చేసినదే తుది నిర్ణయం అవుతుందని దానిని వారు సాధారణ సివిల్ కోర్టులలో సవాలు చేయడానికి కూడా కుదరదని వారి ఆస్తిని గాని డిఆర్ఓ ఎట్టి పరిస్థితులలోనైనా తన వద్దనున్న వివాదాల నమోదు రిజిస్టర్ లో కనుక చేర్చినట్లైతే సదరు చేరికను మీరు హై కోర్టులో తప్ప క్రింది కోర్టులలో సవాలు చేయడానికి వీలుకాకుండా చేశారన్నారు ఇవ్వకపోయినట్లైతే వారు వేసిన దావాకాని, అప్పీలు కానీ చెల్లకుండా పోతాయన్నారు

# కూటమి పార్టీలకు చరమగీతం పాడండి

## నాగిని రవి సింగారెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 29:
రాష్ట్రంలో 14 సంవత్సరాలు మోసపు, అబద్ధపు పాలన చేసిన మోసాల చంద్రబాబు నాయుడు మరియు కూటమి పార్టీలకు ప్రజలు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలని నంద్యాల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి పిలుపు నిచ్చారు. పట్టణంలోని 23వ వార్డులో కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, వార్డు ఇంచార్జి పార్థసారథి ఆద్వర్యంలో నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత టీడీపీ హయాంలో చంద్రబాబు పాలనలో చేసిన మోసాలు, నేడు జగనన్న ప్రభుత్వంలో ప్రజలు చేసిన మంచిని ప్రజలకు తెలియజేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. వీరికి అడుగడుగునా హారతులతో ఘన స్వాగతం పలికారు వార్డు ప్రజలు.ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ....మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆచరణకు సాధ్యం కాని హామీలతో గత 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని మోసాలతో పాలించారని, వీరి మోసాలను ప్రజలు నమ్మవద్దని కోరారు. రానున్న ఎన్నికల్లో అబద్ధపు, మోసాల చంద్రబాబు నాయుడిని, కూటమి పార్టీలకు చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. నంద్యాలలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేగా అధికారం చేపట్టిన శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, చేపట్టనున్న అభివృ ద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. నంద్యాలలో 21 సంవత్సరాలు అధికారంలో ఉన్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ నంద్యాల ప్రజలకు, నంద్యాలకు ఏమి చేశారో ప్రజలు అడగాలని కోరారు. రానున్న మేనెల 13వ తేది వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓట్లు వేసి వేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మురళి వైఎస్ఆర్సిపి నాయకులు పుల్లయ్య, శివకుమార్, గౌతమ్, శ్రీను, చిన్న ,నరసింహులు, సాయి, అభిరేని, మోహన్, శిల్ప రమణ, అన్వర్ భాష కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జగన్ ను ఓటు ఆయుధంతో పాతాళానికి తొక్కేయండి.

**సంపద అంతా శిల్పా కుటుంబం దగ్గరే ఉంది.**
**-కూటమి ప్రభుత్వంలో శాంతి భద్రతలకు తగిన ప్రాధాన్యం.**
**-ఎం కృష్ణాపురం ప్రజాగళం సభలో ప్రసంగించిన ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి గోస్పాడు రూరల్ ఏప్రిల్ 29:
నంద్యాల ప్రాంతంలో ప్రజలంతా ఉపాధి కోసం బయట ప్రాంతాలకు వెళ్తుంటే ఇక్కడ పరిపాలన చేసే శిల్పా కుటుంబం మాత్రం చూస్తూ చూడనట్టు ఉండి పోతుందని అలాగే వారి దృష్టంతా డబ్బు ఎలా సంపాదించాలనే దానిపైనే ఉంటుందని అందుకే వీరి దగ్గర డబ్బంతా ఉండి పోయిందని. శిల్పా రవి వాళ్ళు కుటుంబం ఈ ప్రాంతాన్ని సామంతుల్లా పాలిస్తూ దోపిడీలకు, దౌర్జన్యాలకు, రౌడీయిజానికి కేరాఫ్ అడ్రస్ గా చేశారని . వీళ్లను ఎవరూ ఏమీ అనకూడదని పొరపాటున ఏమైనా అంటే వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తారని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా గోస్పాడు మండలం ఎం కృష్ణాపురం గ్రామ టిడిపి నాయకులు బాలిశ్వర్ రెడ్డి , ఖాదర్ భాష , శివ నాగిరెడ్డి , మురళీకృష్ణ , శివరాం రెడ్డి ఆధ్వర్యంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిలుగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని మాట్లాడుతూ వైసిపి నాయకులను ఇంటికి పంపాలంటే వీళ్లకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు ద్వారా బుద్ధిచెప్పే సమయం వచ్చిందని, కూటమి ప్రభుత్వం వస్తేనే శాంతి భద్రతలు చాలా బలంగా ఉంటాయని. సగటు మనిషికి రక్షణ కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. నంద్యాల యువత కోపం, కసి మనల్ని ఎవడైతే బాధ పెడుతున్నాడో వాళ్లమీద చూపించాలని శిల్పా వాళ్ల జోలికి ఎవరు వచ్చినా వాళ్లని నాశనం చేసే ఆలోచన వీళ్లదని ఎంతకాలం వీరి దాష్టికాలను భరిస్తామన్నారు. అసలు నంద్యాల ఎమ్మెల్యే కి నంద్యాల అభివృద్ధి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అలాగే ఎం కృష్ణాపురం లో ఉన్న గ్రామ సమస్యలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని కాబట్టి ప్రజలందరూ గమనించి నంద్యాల టిడిపి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను (ఎన్ఎండి ఫరూక్) , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజల్ని కోరారు.

# శిల్పా రవి రెడ్డి కి గడప గడపలో బొట్టు పెట్టి హారతులతో ఆశీర్వదిస్తున్న మహిళలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 29:
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 37 వార్డు నందమూరి నగరంలో వార్డు ఇన్చార్జి యూసఫ్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వైసిపి నాయకులు మహిళలు హారతులతో, గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి రాకతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ మీరు చేస్తున్న అభివృద్ధి సంక్షేమం సేవ కార్యక్రమాలు మాకు ఎంతో లబ్ధి చేకూరుతాయని సంతోషం వ్యక్తం చేస్తూ, సీఎం జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలు మా కుటుంబాలలో వెలుగును నింపాయని, మళ్లీ జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రిగా నంద్యాలకు శిల్పా రవి రెడ్డి ఎమ్మెల్యే కావాలని, మేమంతా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామంటూ ప్రజలు తమ అభిప్రాయాన్ని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డికి తెలియజేశారు.
ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 37వ వార్డు నందమూరి నగర్ లో ఎన్నికల ప్రచారంలో ఇంత పెద్ద ఎత్తున మహిళలు హారతులతో స్వాగతం పలకడం చాలా చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజలు మంచి చేసినవారిని ఎప్పటికీ మర్చిపోరని, అలాగే 2019 ఎన్నికలలో జగనన్న ఇచ్చిన ప్రతి మాటను నెరవేరచ్చాడని చెప్పారు. అలాగే 2024 ఎఎన్నికలలో కూడా గతంలో ఇచ్చిన నెరవేర్చిన హామీలను కొనసాగిస్తూ మరింత పెంచుకుంటూ పేదల కుటుంబాలలో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు బూటకాలు, నాటకాలు మొదలు పెట్టారని మీముందుకు వస్తున్నారని వారి మోసపు మాటలు నమ్మరాదని కోరారు. రెండు సంవత్సరాలు కరోనాలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే టిడిపి అభ్యర్థి ఎక్కడికి వెళ్ళిపోయారో తెలియదని, తెలుగుదేశం నాయకులు ప్రజలు కష్టాలలో ఉన్నప్పుడు కనపడరు కానీ ఎలక్షన్లు వచ్చే సమయానికి ప్రజల వద్దకు వచ్చి మాయ మాటలు, అపద్ధపు హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, వారికి మరోసారి ఓటుతోనే బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. మంచి చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. నంద్యాల వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారికి మీ అమూల్యమైన రెండు ఓట్లను వేసి గెలిపించాలని కోరారు.దేశం సుధాకర్ రెడ్డి వార్డు వైసిపి నాయకులు అస్లాం, వసీం, నూర్ ,మహబూబ్, మహమ్మద్, అబ్బాస్ ఆలీ, కలాం , చంద్రశేకర్, రాజేష్, చెన్నయ్య, సర్దార్, లింగమయ్య, ఫకీర్ భాష, సుబ్బరాయుడు, నాగరాజు నాయక్, దీపక్ నాయక్, మరియు వార్డు తూ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బ్యాంక్ అకౌంట్ ద్వారా పెన్షన్ పంపిణీ.

**-25 శాతం డోర్ టు డోర్ పంపిణీ.**
**-జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 29:ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వున్న నేపథ్యంలో పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులకు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా సంబంధిత పెన్షన్ మొత్తం జమవుతుందని జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఉన్న పెన్షన్ లబ్ధిదారులకు డోర్ టు డోర్ పంపిణీ కూడా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధితో మంచానికే పరిమితమైన వారు, అస్వస్థతతో ఉన్నవారు, నడవలేక వీల్ చైర్స్ లో ఉన్నవారు, సైనిక సంక్షేమ పెన్షన్ పొందుతున్న వృద్ధ మహిళలకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తారన్నారు.అలాగే ప్రతి పెన్షన్ దారునికి వారి బ్యాక్ అకౌంటుకే అమౌంట్ జమ చేయబడుతుందన్నారు. పెన్షన్ దారుల వివరాలు ముందుగానే సచివాలయం అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఏ ఒక్క పెన్షనర్ కూడా సచివాలయానికి రావాల్సిన అవసరం లేదని ఆయన వివరించారు. ఏప్రిల్ 24వ తేదీలలో పెన్షన్ డోర్ డెలివరీ ద్వారా అందించిన వారందరికీ సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయబడును అలాగే మే ఒకటో తేదీ కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన వారందరికీ వారి వారి అకౌంట్లోకి డిబిటి ద్వారా పెన్షన్ బదిలీ చేస్తామన్నారు. ఈ పెన్షన్ మొత్తాన్ని పెన్షన్ దారులు మే 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. డోర్ డెలివరీ ద్వారా 51,187 పెంచందారులకు 14.72 కొట్లు, అలాగే డిబిటి ద్వారా 1,71,215 పెన్షన్ దారులకు 51.36 కోట్లు వెరసి మొత్తం జిల్లాలో 2,22,402 పెన్షన్ దారులకు 66.08 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 29:
లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని జిల్లాలోని ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు అన్నారు.
సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేది, నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎస్. మణికందన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు జిల్లాలో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, అభ్యర్థులకు చెందిన ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలలో భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ.... ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగు ణంగా వ్యవహరించాలని పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచించారు. సాధారణ ఎన్నికలు 2024 నియమావళి ప్రకారం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు , సభలు అనుమతులకు ఇతర కార్యకలాపాల కోసం వచ్చే దరఖాస్తులను ఎన్నికల నియమాలు లోబడి అనుమతులు మంజూరు చేస్తామన్నారు.
మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పటిష్టంగా అమలు చేస్తామన్నారు. ఎన్నికల ఉల్లంఘన ఫిర్యాదు స్వీకరించేందుకు తాము అందుబాటులో ఉంటామని వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.అలాగే ఎన్నికల ఖర్చుకు సంబంధించి అసెంబ్లీ అభ్యర్థికి రూ.40 లక్షలు, పార్లమెంట్ అభ్యర్థికి 95 లక్షలు రూపాయలు దాటకూడదని... ఇందుకు సంబంధించిన అన్ని రకాల రిజిస్ట్రర్లు తప్పకుండా మెయింటెన్ చేయాలని వ్యయ పరిశీలకులు వివరించారు. పోటీలో ఉన్న అభ్యర్థులు బ్యాంకు ఖాతాలను నూతనంగా ప్రారంభించి ఆయా ఖాతాలను నుండే ఎన్నికల ఖర్చును వినియోగించాలన్నారు. అభ్యర్థుల ఖర్చు వివరాలకు సంబంధించి అడిషనల్ ఎక్స్పెండిచర్ ఏజెంట్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.
మే 2, 6, 10వ తేదీలలో అభ్యర్థులు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేస్తామన్నారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ఏ పార్టీకి కానీ, ఎవరికైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమను నేరుగా సంప్రదించాలని తెలిపారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY VARADALA MAHESH PRINTED AT DHARSHINI PRINTERS Door NO 17-2-1/1, D.M. PALLI,WARD 32 VILLAGE, BAPATLA WEST U VILLAGE, BAPATLA MANDAL BAPATLA 522101 GUNTUR DISTRICT ANDHRA PRADESH PUBLISHED AT Door NO 17-2-1/1, DAGGUMALLI VARI PALEM, BAPATLA POST and MANDAL, GUNTUR DISTRICT 522101. ANDHRA PRADESH EDITOR VARADALA MAHESH RNI Reg No APTEL/2022/85794 CELL 9966829276 Mail ID vignanavilekari@gmail.com